TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలని అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :132 | prajadivvs57@gmail. com | మంగళవారం 17, మార్చి 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-



# విజన్ 2047

## లక్ష్యం 3 ట్రిలియన్ డాలర్లు

- అసెంబ్లీలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా దిశానిర్దేశం
- దేశ జీడీపీకి 4.99 శాతం వాటా ఇస్తున్న తెలంగాణ..
- ఉభయ సభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగం

ప్రతి పౌరుడిని అభివృద్ధిలో భాగస్వామిని చేస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన చేసినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రకటించారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తొలుత తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించిన గవర్నర్, 'విజన్ 2047' ద్వారా తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం వాటా అందిస్తోందని, తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలకు చేరిందని ఆయన వెల్లడించారు. ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందని, గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ. 5.72 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ అనే వినూత్న నమూనాలను అనుసరిస్తోందని గవర్నర్ వివరించారు.

మిగతా 2 లో

"ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు.



## 31 వరకు అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామ నవమికి సెలవులు
- బీఏసీ సమావేశంలో నిర్ణయం

2

## శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా

పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సీఎం, మంత్రులు

2

## ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి

ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు



## అన్ని రాష్ట్రాల్లోనూ గ్యాస్ నిల్వలు

- వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన



## యుద్ధం వేళ చైనా దూకుడు

తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మోహరింపు





## ఆరేళ్ల బాలికపై లైంగిక దాడి, హత్య

చాక్లెట్ ఆశచూపి చిన్నారిని తీసుకెళ్లిన కామాంధుడు..

సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడి అరెస్ట్

2 లో..

హైదరాబాద్ నగర శివార్లలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత హేయమైన ఘటన వెలుగులోకి వచ్చింది. మానవత్వాన్ని మంటగలుపుతూ ఆరేళ్ల పసిగుడ్డుపై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడి, ఆపై గొంతు నులిమి దారుణంగా హత్య చేశాడు.

## నందిని సిధారెడ్డికి 'కేంద్ర సాహిత్య అకాడమీ' అవార్డు

- 'అనిమేష' కవితా సంపుటికి దక్కిన గౌరవం..
- సాహితీవేత్తలు, కేసీఆర్, కేటీఆర్ హర్షం

2



## ఫలక్‌నుమాలో భారీ అగ్నిప్రమాదం



- సోఫాల తయారీ కేంద్రం దహనం
- ఫరూఖ్‌నగర్ బస్‌డిపో సమీపంలో చెలరేగిన మంటలు..
- ఇతర దుకాణాలకు వ్యాప్తి

2

## సమావేశాలకు ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

- ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇవ్వాలి..
- సీఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిపై ముఖ్యమంత్రి సీరియస్

2





## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

- సిద్దిపేట జిల్లాలో వడగళ్ల వాన



# రేపు రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ కిట్స్

## పంపిణీని ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన రైతులకు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ చేసే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర సచివాలయం నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 489 క్లస్టర్లలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61,125 మంది రైతులకు ఈ కిట్లను అందజేయడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను మరియు చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులు ఉంటాయి. సచివాలయంలో మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, ఆయా జిల్లాల్లోని రైతు వేదికలలో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రైతులకు ఈ కిట్లను పంపిణీ చేస్తారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

# జనాభా ప్రాతిపదికన బీసీలకు బడ్జెట్ కేటాయింపులు

## డిప్యూటి సీఎం భట్టితో బీసీ మంత్రుల భేటీ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్‌లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్‌పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం వడగళ్ల వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాలను వడగళ్ల వాన వణికించింది. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం కురిసింది. పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా జరాసంఘం, కోహిర్, న్యాల్కల్, రాయికోడ్ మండలాల్లో వర్షపు జల్లులు పడ్డాయి. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతుందని వివరించింది. అందువల్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నుంచి వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో సోమ, మంగళ, బుధవారాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలోనే సోమవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో వడగండ్ల వాన కురవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. మరోవైపు హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రాత్రి సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదిలా ఉంటే.. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. అలాగే, కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, రాయలసీమలోని నంద్యాల, కర్నూల్, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. మరోవైపు అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమలతోపాటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

# ఆరేళ్ల బాలికపై లైంగికదాడి హత్య

## చాక్లెట్ ఆశచూపి చిన్నారిని తీసుకెళ్లిన కామాంధుడు..

## సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ నగరంలోని నార్సింగిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. చాక్లెట్ ఇప్పిస్తానంటూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామాంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మానవత్వం అనే విషయాన్ని మంట కలుపుతూ కేవలం ఆరేళ్ల వయసున్న ఓ చిన్నారిపై అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు నార్సింగిలో నివసించే ఆరేళ్ల బాలిక ఆదివారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటూ ఉంది. అయితే ఉనట్లుంది కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిన్నారి అదృశ్యంపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాధితురాలి ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి బాలికకు చాక్లెట్ ఇప్పిస్తానని నమ్మించి, తన వెంట తీసుకువెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. ఈ ఆధారాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి, కొద్దిసేపటికే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన దారుణానికి పాల్పడినట్లు అంగీకరించాడు. బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఆపై ఎక్కడ దొరికిపోతానో అన్న భయంతో ఆమెను దారుణంగా హత్య చేసినట్లు తెలిపాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో నిందితుడు చూపిన ప్రాంతంలో పోలీసులు బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

# విజన్ 2047.. లక్ష్యం 3 ట్రిలియన్ డాలర్లు

మొదటి పేజీ తరువాయి

పట్టణాభివృద్ధిలో భాగంగా జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని నాలుగు కమిషనరేట్లుగా విభజించామన్నారు. మూసీ నది ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని, మొదటి దశలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు చేపడతామని తెలిపారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తామని, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మిస్తామని పేర్కొన్నారు. ఐటీ రంగంలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని, ఎగుమతులు రూ. 3.13 లక్షల కోట్లకు చేరి 9.39 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. సంక్షేమ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ఇల్లు లేని పేదల కోసం 4 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతు భరోసా కింద రూ. 9,000 కోట్లు, పంట రుణమాఫీ కోసం రూ. 20,616 కోట్లు వెచ్చించామన్నారు. మహిళా సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. లక్ష కోట్ల రుణాలు అందించేలా ప్రణాళికలు రూపొందించామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 9,222 కోట్లు ఆదా అయ్యాయని చెప్పారు. విద్యా రంగంలో సంస్కరణల కోసం అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్, నిరుద్యోగుల కోసం రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాల భర్తీ చేపట్టామన్నారు. గవర్నర్ ప్రసంగం సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ఆరు గ్యారెంటీల అమలుపై నిరసన వ్యక్తం చేసినప్పటికీ, ఆయన తన ప్రసంగాన్ని కొనసాగించి రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను సభ ముందు ఉంచారు.



# శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

## లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా

## పుష్పాంజలి ఘటించిన సీఎం, మంత్రులు



శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను ఈ సందర్భంగా నేతలు స్మరించుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

# 31 వరకు అసెంబ్లీ

## 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

## ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు

## బీఏసీ సమావేశంలో నిర్ణయం



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆరఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

- ప్రతిపక్షాల ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇవ్వాలి..
- సీఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిపై ముఖ్యమంత్రి సీరియస్

శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.



# ఫలక్‌నుమాలో భారీ అగ్నిప్రమాదం

## సోఫాల తయారీ కేంద్రం దహనం

నగరంలోని ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఫరూఖ్‌నగర్ బస్‌డిపో సమీపంలో ఉన్న ఒక సోఫాల తయారీ కేంద్రంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేసింది. ఈ ప్రమాదంలో తయారీ కేంద్రంతో పాటు పక్కనే ఉన్న ఫర్నిచర్ దుకాణం, మరికొన్ని చిన్న షాపులకు మంటలు వేగంగా వ్యాపించాయి. తయారీ కేంద్రంలో సోఫాల తయారీకి ఉపయోగించే ఫోమ్, చెక్క సామగ్రి, ఇతర రసాయనాలు ఉండటంతో మంటలు నిమిషాల వ్యవధిలోనే ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. ఈ ఘటనతో స్థానిక వ్యాపారులు, నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫోమ్ వంటి పదార్థాల వల్ల మంటలు అదుపులోకి రావడం కష్టతరంగా మారినప్పటికీ, అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది శ్రమించి మంటలను నియంత్రించే ప్రయత్నం చేశారు. స్థానికులు కూడా అప్రమత్తమై కొన్ని దుకాణాల నుంచి విలువైన వస్తువులను బయటకు తరలించడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే, దుకాణాల్లోని సోఫాలు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమవడంతో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.



# లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీక్ష**



**సిరిసిల్ల, మార్చి - 16 ప్రజా దివాస్** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలిలో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ

**- ఐడీఓసీ లో ఆవిష్కరించిన కలెక్టర్**



**సిరిసిల్ల, మార్చి - 16 ప్రజా దివాస్** అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులతో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఎస్ సీ, బీ కాం, బీఏ తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు.త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కే శారద అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కే వై కరుణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 142 దరఖాస్తుల రాక

**- అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సిరిసిల్ల, మార్చి -- 16 ప్రజా దివాస్** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 56, డీఆర్డీఓకు -- 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు.ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపై బిజెపి అర్ధనగ్న ప్రదర్శన




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని ఇప్పటివరకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా చేపట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మరచి పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు, స్థానిక పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలను చేశారు. సిఐ వెంకటేష్ ,ఎస్సై రాహుల్ రెడ్డి తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. రైతు బంధు, సన్న వడ్లకు బోనస్, మహిళలకు రూ.2500, వృద్ధాప్య పెన్షన్ల పెంపు వంటి పథకాలు అమలు కాలేదని దుయ్యబట్టారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సమీక్ష

**-పేదల సొంతింటి కల సాకారం కావాలి..**

**అధికారులకు పుల్కం రాజు ఆదేశాలు**

**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 16** త్వరితగతిన ఇందిరమ్మ గృహాల పూర్తి: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో భేటీవేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ గృహాల పురోగతిపై సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు కమిషనర్ సంపత్ కుమార్ వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక గూడు అనేది పేద కుటుంబానికి ఇచ్చే అతిపెద్ద సామాజిక భరోసా అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతుందని ఆయన



పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిధులు సకాలంలో అందేలా చూడాలని, నిర్మాణ దశల్లో వారికి అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా చూడటమే మన లక్ష్యమని పుల్కం రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు




ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్లను ఎల్లారెడ్డిపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు, అంగన్వాడి టీచర్లు జీతాల పెంపు, ఒక పూట బడి కోసము హైదరాబాద్ లోని అసంబ్లీ ముట్టడి కోసం అంగన్వాడి టీచర్లు ఇవాళ వెళ్తుండగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం జీతాలు పెంచి మాట నిలబెట్టుకోవాలని అన్నారు, అరెస్టు అయిన వారిలో కొర్రి సునీత,నేవూరి నర్మద, నల్ల నాగుల కవిత,సుంకరి బాల నర్సమ్మ, అరుణ, మల్లారం సులోచన,బుర్క కృష్ణవేణి,ఆయమ్మలు రేణుక ,బోన్ల రేణుక, మంగురపు రవళి,రేసు సత్తమ్మ, అదేవిధంగా ఆయాలు ఉన్నారు

# ఏసీబీ వలలో కరీంనగర్ సూపరింటెండెంట్

**- బినామీ ఖాతాల ద్వారా 14 లక్షల వసూలు!**

**- యూపీఐ ద్వారా లంచాలు.. బినామీ అకౌంట్లతో అక్రమార్జన: అవినీతి అధికారి అరెస్ట్**



**కరీంనగర్/ప్రజాదివాస్ మార్చి 16** లంచాల కోసం బినామీ ఖాతాలను ఉపయోగిస్తూ అడ్డంగా దొరికిపోయిన ఓ ప్రభుత్వ అధికారిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ (జౌా) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఈగల మధుసూదన్ సోమవారం ఏసీబీ వలలో చిక్కారు. ఫైళ్ల పరిశీలన మరియు ఆమోదంలో ఉన్న లోపాలను సరిదిద్దడానికి, అలాగే కొన్నిటిని దాచిపెట్టడానికి (ూఎతీబ్ఱఅం ఖఅం ాబాజూజూతీశీఋశ్రీ) మధుసూదన్ కాంట్రాక్టర్లు మరియు ఉద్యోగుల నుండి భారీగా లంచాలు డిమాండ్ చేసినట్లు తేలింది.ముఖ్యంగా, లంచం డబ్బును నేరుగా తీసుకోకుండా భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లోని ఒక బినామీ ఖాతా ద్వారా యూపీఐ (ఖూ×) లావాదేవీల రూపంలో స్వీకరించినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైంది. సెప్టెంబర్ 15, 2022 నుండి సెప్టెంబర్ 20, 2023 మధ్య కాలంలో సుమారు 14,77,003 రూపాయల అక్రమ నగదును ఈ బినామీ ఖాతా ద్వారా పొందినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో మధుసూదన్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు, అతనిని కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అర్ధ నగ్న ప్రదర్శనతో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత




**ముస్తాబాద్/ మార్చ్ 16 ప్రజా దివాస్** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మరియు రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అర్ధ నగ్న ప్రదర్శన తో ఎమ్మార్వో రామచంద్రం కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా నాయకులు ఏళ్ల గిరిధర్ రెడ్డి,పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న మహేష్ గూడ బాల్ రెడ్డి,మీస స్వామి అనిల్, దీటి సత్యం, సత్యం రెడ్డివార్డు మెంబర్ వేణు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి,పెద్దురి శ్రావణ్,కర్ణాకర్,వెంకటేష్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

**రాజన్న సిరిసిల్ల జిల్లా::// పై ఫోటో ఉన్న గుర్తు తెలియని ఆడ మనిషి మృతదేహం సిరిసిల్లలోని కార్గిల్ చెరువులో తేది : 16-03-2026 రోజున లభ్యం, మృతురాలి వయస్సు అందాద 55-65 వరకు ఉంటుంది, ఆమె 4'.4" ఎత్తు, గుండ్రటి ముఖం, చామనచాయ రంగులో ఉండి, లేత ఆకుపచ్చ రంగు చీర, ముదురు ఆకుపచ్చ జాకెట్ దరించినది, మెడలో తెలుపు మరియు గులాబి రంగు దారం, నలుపు మరియు బంగారు రంగు పూసల దండ కలదు . చేవులకు కమ్మలు, ముక్కుకు పుక్కు పుల్లలు కలవు. శవమును సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరచనైనది, ఎవరికైనా ఆచూకి తెలిస్తే ఈ క్రింది నెంబర్ కి తెలుపగలరు.**

N.Srinivas, Inspector of Police-8712656366

A.Muralidhar Goud, Sub-Inspector of Police-9989807854.



TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక



## బాలనగర్‌లో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం

**- పశువులకు టీకాలు వేయించడం పాడి రైతుల బాధ్యత: మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు**







**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 16** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బాలానగర్ లో సోమవారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం వల్ల పాడి పరిశ్రమ లాభసాటిగా ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డి. అభిలాష్, పశువైద్య సిబ్బంది శంకర్, రాజేందర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి మరియు స్థానిక పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ. 21.50 లక్షలతో కొత్త వాహనాల కొనుగోలు: ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు

**- పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి: మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ ప్రారంభం**










**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 16** మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు మరియు వాటర్ ట్యాంకర్ ట్రాలీని సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మున్సిపల్ కమిషనర్ మరియు పాలకవర్గ సమక్షంలో ప్రారంభించారు. సుమారు 21.50 లక్షల వ్యయంతో వీటిని కొనుగోలు చేసినట్లు చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీకి ఇప్పటివరకు 6 ట్రాక్టర్లు ఉండగా, చెత్త సేకరణకు మరిన్ని వాహనాలు అవసరమని గుర్తించి వీటిని సమకూర్చుకున్నామని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త పాలక వర్గం ఏర్పడిన తర్వాత పట్టణంలో ప్రధానమైన శానిటేషన్ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ వాహనాలు కొనుగోలు చేశామని వివరించారు. మరో కౌన్సిలర్ తుమ్ మధు మాట్లాడుతూ కొత్త పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరి సహకారంతో పట్టణాన్ని మరిన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నీటి కాల్వకు అడ్డంగా చెక్కలు..గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు..



**రుద్రంగి మండలం/ప్రజాదివాస్ మార్చి 16** నీటి కాల్వ ప్రవాహానికి అడ్డుకట్ట వేసి, కాల్వ తెగిపోయేలా ప్రమాదకర స్థితికి చేర్చిన గుర్తుతెలియని వ్యక్తులపై రుద్రంగి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..జోగాపూర్ పంప్ హౌస్ నుండి నీటిని కాల్వ ద్వారా నాగారం చెరువుకు తరలిస్తున్నారు. అయితే రాత్రి రుద్రంగి గ్రామ శివారులోని ఒక తూము వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఒక చెక్కను అడ్డంగా పెట్టారు. దీనివల్ల నీటి ప్రవాహం నిలిచిపోయి, కాల్వ కట్టపై ఒత్తిడి పెరిగింది. సకాలంలో గమనించకపోతే కాల్వ తెగిపోయి, సమీపంలోని పంట పొలాలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఏర్పడేది. ఈ ఘటనపై ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ (ూజు) దుబ్బాక వినయ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించేలా ప్రవర్తించిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రుద్రంగి ఎస్ఐ మోతిరాం తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని వదిలిపెట్టబోమని, విచారణ అనంతరం నిందితులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.

## రుద్రంగిలో బీజేపీ నిరసన: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్వోకు వినతి

**- ప్రభుత్వ హామీలు గాలికే.. రెవెన్యూ కార్యాలయం వద్ద బీజేపీ నేతల ధ్వజం**
**- సర్టిఫికెట్ల జాప్యంపై ఆగ్రహం: విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని వేణుగోపాలరావు డిమాండ్**







**రుద్రంగి మండలం/ ప్రజా దివాస్ మార్చి 16** రుద్రంగి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కర్ణబత్తుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి మరియు రైతు భరోసా వంటి పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయంలో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యం వల్ల విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్యాల శ్రీనివాస్, గండి శ్రీనివాస్, బలగం శ్రీధర్, అల్లూరి అశోక్ రెడ్డి, లౌడ్య శ్రీనివాస్, అక్కినపల్లి నర్సయ్య, బాసని దయానందం, మరిపెల్లి దశరథం, రాచకొండ గంగ నరసయ్య, గసికంటి వెంకటి, చెట్పల్లి జనార్ధన్, కాసోజు వంశీ, మోతె నితిన్, నెవురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ అర్బన్ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 16** ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చనందున భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రభుత్వానికి గుర్తు చేసే విధంగా ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మిడ్ మానేరు ముంపు గ్రామానిర్వాసితులకు ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు ,మిగతా పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి గారు ముంపు గ్రామాలలో నిద్ర చేసి చెప్పడం జరిగింది అధికారంలోకి వచ్చిన తర్వాత అవి మరిచినారు కావున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రభుత్వానికి ఒకటే హెచ్చరిస్తున్నాం మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించకుండా ఐదు లక్షల నాలుగు వేలు ఇవ్వకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, యువమోర్చా రాష్ట్ర నాయకులు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, ఆరేపల్లి ఉపసర్పంచ్ సిలువేని ప్రశాంత్ ,ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, సీనియర్ నాయకులు చల్ల నరసయ్య, రేగుల పరుశురాం, పోచంపల్లి భాను కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ మండల కార్యదర్శి కొలనూరి సంజీవరెడ్డి, చొక్కాల మధు అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్ నాయకులు పెరంగాని మల్లేశం, ముదాం శ్రీనివాస్ చొక్కాల ప్రశాంత్, చర్ల దేవరాజ్, కంసాని రాము, వికాస్, గొడుగు మహేష్, దామోదర్ రెడ్డి

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం



**వేములవాడ /ప్రజాదివాస్ మార్చి 16** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ద్వారా 2025-26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద జిల్లాలోని అర్హులైన అభ్యర్థుల నుండి వివిధ ఆర్థిక సహాయ పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంఘం చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు అనుసంధానంతో రవాణా రంగం కింద ఈవీ టూ వీలర్ మరియు ఈవీ త్రీ వీలర్ వాహనాలకు, అలాగే వ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 50 ఏళ్ల వరకు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21 నుండి 60 ఏళ్ల లోపు ఉండాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000 మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000 మించకూడదు. సోలార్ పంప్ సెట్ల కోసం కనీసం రెండు ఎకరాల భూమి కలిగి ఉండాలి. ఈవీ ద్విచక్ర వాహనాల కోసం జొమాటో, స్విగ్గీ, రాపిడో వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఉంటుందని, వారు సంబంధిత సర్టిఫికేట్లు సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీసేవ ద్వారా పొందిన కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలు, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు దివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్లతో ఈ నెల 17.03.2026 నుండి 24.03.2026 వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాలు మరియు మున్సిపాలిటీల పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని





**తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క గారు,రాష్ట్ర మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారుఅసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సభ్యులకు దిశ నిర్దేశం చేశారు - వేములవాడ/ప్రజా దివాస్ మార్చి 16**